‘ఆసరా’కు మోక్షమెప్పుడో?

- ఏళ్లుగా ఎదురు చూస్తున్న దరఖాస్తుదారులు
- పట్టించుకోని అధికారులు, ప్రభుత్వం

బోధన్‌టౌన్‌(బోధన్‌): వృద్ధాప్య సమయంలో, నడవలేని పరిస్థితిలో, తోడును కోల్పోయినప్పుడు, ఒంటరి జీవితం గడుపుతున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆసరాగా ఉండి పింఛన్‌ ఇచ్చి ఆదుకుంటుందని ఎదురు చూస్తున్న వారికి నిరాశే ఎదురవుతోంది. బోధన్‌ బల్దియా పరిధిలోని 38 వార్డుల్లో 8,284 మందికి ఆసరా పింఛన్‌లను ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో వృద్ధాప్య పింఛన్లు–2330, వితంతు–3119, వికలాంగుల–1112, కల్లు గీత కార్మికులు –34, చేనేత కార్మికులు–10, బీడీ కార్మికులు–1293, ఒంటరి మహిళలు–386 ఉన్నారు. నాలుగేళ్ల క్రితం వివిధ రకాల ఆసరా పింఛన్ల కోసం చాలా మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం బోధన్‌ బల్దియా పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారిలో కొంత మందికి మాత్రమే పింఛన్‌ మంజూరు చేసింది. మిగితా వారి దరఖాస్తులు విచారణ పూర్తయినా ఇప్పటి వరకు పింఛన్‌ రాకపోవడంతో వస్తుందనే ఆశతోనే కాలం వెల్లదీస్తున్నారు.





పెండింగ్‌లోనే 1,075 దరఖాస్తులు

బల్దియా పరిధిలో ఇప్పటి వరకు 1075 దరఖాస్తులు పెండింగ్‌లోనే ఉన్నాయి. సెప్టెంబర్‌ నెలలో అరకొరగా ప్రభుత్వం ఆసరా పింఛన్‌లు మంజూరు చేసినా మిగిలిన దరఖాస్తుదారులు మంజూరు కోసం ఎదురు చూస్తున్నారు. వృద్ధాప్య పింఛన్లు–750, వితంతు–226, వికలాంగుల–55, ఒంటరి మహిళ–40, కల్లుగీత కార్మికులు–4 పెండింగ్‌లో ఉన్నాయి. వీరికి పింఛన్లు ఎప్పుడు మంజూరవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని రకాల ఆసరా దరఖాస్తులను ఇప్పటికే ఆన్‌లైన్‌ చేశాం. విచారణ కూడా పూర్తి చేశాం. త్వరితగతిన మంజూరు చేసేలా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళతాం.
–ఖమర్‌ అహ్మద్‌, మున్సిపల్‌ కమిషనర్‌, బోధన్‌

‘మున్సిపల్‌లో అవినీతి రాజ్యమేలుతోంది’

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్‌ మున్సిపల్‌లో అవినీతి రాజ్యమేలుతోందని బీజేపీ మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి ఆరోపించారు. ఆర్మూర్‌ పట్టణంలోని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్‌ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. మున్సిపల్‌ పరిధిలో అక్రమంగా ఇంటి నెంబర్లు కేటాయించడం, భూములను ఆక్రమించుకున్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో 2018 టీయూఎఫ్‌ఐడీసీ ద్వారా విడుదలైన రూ.70 కోట్లను కొత్తగా విడుదల చేస్తున్నట్లు ఆర్మూర్‌ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. అవినీతిపై విచారణ చేయించి వాస్తవాలను ప్రజలకు తెలపాలని డిమాండ్‌ చేశారు. బీజేపీ ఆర్మూర్‌ అసెంబ్లీ కన్వీనర్‌ పాలెపు రాజు, పట్టణ అధ్యక్షుడు జెస్సు అనిల్‌, ద్యాగ ఉదయ్‌, కౌన్సిలర్‌ సాయికుమార్‌ పాల్గొన్నారు.


మున్సిపల్‌ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నేతలు

‘ఆరోగ్య మహిళ’ను వినియోగించుకోండి



బోధన్‌: రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంపూర్ణ ఆరోగ్యం కోసం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోధన్‌ సీడీపీవో జానకమ్మ సూచించారు. బుధవారం పట్టణ కేంద్రంలోని రాకాసీపేట్‌ అర్బన్‌ హెల్త్‌ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళ విభాగంలో సీడీపీవో, అంగన్‌వాడీ టీచర్లు వైద్య పరీక్షలు చేసుకున్నారు. వైద్యురాలు అంజలి, ఐసీడీఎస్‌ అర్బన్‌ సూపర్‌వైజర్‌ రాధిక రాథోడ్‌ పాల్గొన్నారు.

జిల్లా ఉద్యమాన్ని కొనసాగిస్తాం



బోధన్‌: బోధన్‌ కేంద్రంగా ప్రత్యేక జిల్లా సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని న్యాయవాదులు తెలిపారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను ప్రజాప్రతినిధులు గుర్తించాలని, ప్రభుత్వం స్పందించాలని కోరారు. ప్రత్యేక జిల్లా కోసం జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 122వ రోజుకు చేరాయి.

పట్టణ అభివృద్ధికి నిధుల విడుదల

ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్‌ పట్టణ అభివృద్ధికి సుమారు రూ.70 కోట్లు మంజూరు చేయించినట్లు మున్సిపల్‌ కమిషనర్‌ ప్రసాద్‌ చౌహాన్‌ తెలిపారు. బుధవారం మున్సిపల్‌ కార్యాలయంలో ఆయన నిధుల వివరాలు వెల్లడించారు. మొదటి ఫేజ్‌లో కమ్యూనిటీ హాళ్లకు రూ.8.85 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.2.70 కోట్లు, స్లాటర్‌ హౌజ్‌కు రూ.50లక్షలు, వెల్కమ్‌ ఆర్చ్‌కు రూ.45 లక్షలు, డెవలప్‌మెంట్‌ ఆఫ్‌ బస్‌బేస్‌కు రూ.50 లక్షలు, మార్కెట్‌ డెవలప్‌మెంట్‌కు రూ.2.75 కోట్లు, క్రిమటోరియమ్‌ డెవలప్‌మెంట్‌కు రూ. 2.65 కోట్లు, ఎల్‌ఈడీ సెంట్రల్‌ లైటింగ్‌కు రూ.2కోట్లు, ఓపెన్‌ జిమ్స్‌, స్విమ్మింగ్‌ పూల్‌, క్రికెట్‌ గ్రౌండ్‌కు రూ.2 కోట్లు, సిద్దుల గుట్ట డెవలప్‌మెంట్‌కు రూ.2.50 కోట్లు, స్త్రీ శక్తి భవన్‌కు రూ.10 లక్షలు, రెండవ ఫేజ్‌లో అంతర్గత రోడ్లకు రూ.17 కోట్లు, కమ్యూనిటీ హాల్స్‌ రూ. 5.95 కోట్లు, మూడవ ఫేస్‌లో బీటీ రోడ్లకు రూ.16.73 కోట్లు, సెంట్రల్‌ లైటింగ్‌, డివైడర్లకు రూ.2 కోట్లు, జంక్షన్‌ డెవలప్‌మెంట్‌కు రూ.50లక్షలు, సీసీడ్రైన్స్‌కు రూ.77 లక్షలు మంజూరైనట్లు పేర్కొన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్‌ కమిషనర్‌ ప్రసాద్‌

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం


బాల్కొండలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్‌ సూరాజ్‌ రెడ్డి, సర్పంచ్‌ సునీత


ఆంధ్రనగర్‌లో.. సర్పంచ్‌ నాయుడు రామారావు


నవీపేటలో.. సొసైటీ డైరెక్టర్‌ కాంతం రెడ్డి

బాల్కొండ: మండల కేంద్రంలో స్థానిక సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం సహకార సంఘం చైర్మన్‌ నాగులపల్లి సురాజ్‌రెడ్డి ప్రారంభించారు. తహసీల్దార్‌ వినోద్‌, సర్పంచ్‌ సునీత, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి పాల్గొన్నారు.
నవీపేట: నవీపేట సొసైటీ పరిధిలోని అయ్యప్ప టెంపుల్‌ సమీపంలో సొసైటీ డైరెక్టర్‌ కాంతం రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సొసైటీ డైరెక్టర్‌ గంగోనే రాము, రైతులు ప్రతాపరెడ్డి, సుదర్శన్‌ గౌడ్‌, నర్సారెడ్డి, శ్రీనివాస్‌ రెడ్డి, గంగాధర్‌, తదితరులు పాల్గొన్నారు.
వేల్పూర్‌: వెంకటాపూర్‌, అక్లూర్‌, మోతె గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు బుధవారం ప్రారంభించారు. వైస్‌ ఎంపీపీ బోజపల్లి సురేష్‌, ఎంపీటీసీ దొల్ల రాజేశ్వర్‌రెడ్డి, ఐకేపీ సీసీలు పాల్గొన్నారు.
కమ్మర్‌పల్లి: అమీర్‌నగర్‌, ఇనాయత్‌నగర్‌లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ప్రజాప్రతినిధులు బుధవారం ప్రారంభించారు. సెర్ప్‌ ఏపీఎం కుంట గంగాధర్‌, ప్రజాప్రతినిధులు సామ బాపురెడ్డి, గౌతమి, పుప్పాల గంగాధర్‌, తదితరులు పాల్గొన్నారు.
నందిపేట్‌(ఆర్మూర్‌): ఆంధ్రనగర్‌, కౌల్‌పూర్‌ గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఆంధ్రనగర్‌ సర్పంచు నాయుడు రామారావు, ఐకేపీ ఏపీఎం మాణిక్యం, మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మ, తదితరులు పాల్గొన్నారు.
మోర్తాడ్‌: దోన్‌పాల్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్‌ బద్దం అశోక్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్‌ పర్స దేవన్న, ఉప సర్పంచ్‌ ముత్యాల పెద్దోళ్ల రమేష్‌, సహకార సంఘం వైస్‌ చైర్మన్‌ దడివె నవీన్‌ పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

బోధన్‌రూరల్‌(బోధన్‌): గ్రామాల్లో చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యత పాటించాలని బోధన్‌ ఎంపీపీ బుద్దె సావిత్రి, జెడ్పీటీసీ లక్ష్మీలు అన్నారు. బుధవారం ఊట్‌పల్లిలో సీసీ రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధే సీఎం కేసీఆర్‌ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే షకీల్‌ నాయకత్వంలో ప్రతిఒక్కరూ కృషి చేయలన్నారు. ఎన్‌డీసీసీబీ డైరెక్టర్‌లు శరత్‌, గంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్‌ వీఆర్‌ దేశాయ్‌ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం


ఊట్‌పల్లిలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

బాల్కొండ: ముప్కాల్‌ మండల కేంద్రంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌ నిధులు రూ.15 లక్షలతో చేపడుతున్న సిమెంట్‌ రోడ్డు పనులను బుధవారం ఉప సర్పంచ్‌ సువర్ణతో కలిసి బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్‌ ప్రారంభించారు. బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

సమయపాలన లేకుండా సరుకుల పంపిణీ


వినతి పత్రం అందజేస్తున్న రాము

నందిపేట్‌(ఆర్మూర్‌): వెల్మల్‌ గ్రామంలోని చౌకధరల దుకాణం డీలర్‌ సమయపాలన లేకుండా సరుకులను పంపిణీ చేస్తున్నాడని ఆరోపిస్తూ ఆ గ్రామానికి చెందిన బోగ రాములు బుధవారం స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహసీల్దార్‌ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. తూకం సరిగా కూడ చేయడం లేదని, ఇదేమిటని ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. డీలరుపై చర్యలు తీసుకోవాలని కోరారు.

‘ఇందూర్‌’లో లయన్స్‌ క్వెస్ట్‌ గ్రాడ్యుయేషన్‌ వేడుకలు



లయన్స్‌ క్వెస్ట్‌ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న క్లబ్‌ ప్రతినిధులు

బోధన్‌: పట్టణంలోని ఇందూర్‌ హైస్కూల్‌లో లయన్స్‌ క్వెస్ట్‌ గ్రాడ్యుయేషన్‌ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన లయన్స్‌ ఇంటర్నేషనల్‌ డిస్ట్రిక్‌ గవర్నర్స్‌ గాంధాని శ్రీనివాస్‌, , లక్ష్మిలు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాల ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లో జవాబుదారీతనం, సామాజిక, నైతిక విలువలు, నైపుణ్యాభివృద్ధి పెంపుదల లక్ష్యంగా తమ సంస్థ క్వెస్ట్‌ శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగా ఇందూర్‌ హైస్కూల్‌ను ఎంపిక చేసి స్కిల్స్‌ ఫర్‌ అడోల్స్‌సెన్స్‌ అనే ప్రత్యేక శిక్షణను విద్యార్థులకు అందించినట్లు తెలిపారు. ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడటమే లయన్స్‌ క్వెస్ట్‌ ముఖ్య ఉద్దేశమని వివరించారు. పాఠశాల కరస్పాండెంట్‌ కొడాలి కిషోర్‌ మాట్లాడుతూ.. లయన్స్‌ క్వెస్ట్‌ శిక్షణ తమ పాఠశాల విద్యార్థులకు చాలా దోహదపడిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్‌, అర్హత సర్టిఫికెట్లు అందజేశారు. లయన్స్‌ క్వెస్ట్‌ కో–ఆర్డినేటర్‌ రుమాండ్ల నారాయణ, స్థానిక లయన్స్‌ క్లబ్‌ల ప్రతినిధులు సూర్యనారాయణ, శ్యాంసుందర్‌, శ్రీనివాస్‌ రాజు, వై. శ్రీనివాస్‌రావు, నర్సింహారెడ్డి, పాఠశాల హెచ్‌ఎం రామారావు పాల్గొన్నారు.

డబుల్‌ బెడ్‌ రూం ఇళ్ల కోసం ఉద్యమిద్దాం

పెర్కిట్‌(ఆర్మూర్‌): అర్హులైన పేదలకు డబుల్‌ బెడ్‌ రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్‌ చేస్తూ సీపీఐఎంఎల్‌ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి ప్రభాకర్‌, డివిజన్‌ కార్యదర్శి దేవారం ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మామిడిపల్లిలో నిజాంసాగర్‌ కాలువ ప్రక్కన నిరుపేదల నివాస స్థలాలను బుధవారం నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని అలాగే స్థలం ఉన్నవారికి ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. గురువారం పట్టణంలోని ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు బట్టు కిషన్‌, శ్రీనివాస్‌, ముత్తెన్న, శంకర్‌, నవీన్‌ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రజాపంథా నాయకులు

కార్యకర్తలు పథకాలను ప్రజలకు వివరించాలి



నందిపేట్‌(ఆర్మూర్‌): మండల కేంద్రంలో బుధవారం బీఆర్‌ఎస్‌ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్‌ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు ప్రతి ఒక్క కార్యకర్త వివరించాలని సూచించారు. సమావేశంలో నాయకులు భాస్కర్‌, ఉల్లి శ్రీనివాస్‌గౌడ్‌, మాజరొద్దీన్‌, భరత్‌, బజరంగ్‌ పాల్గొన్నారు.

మహనీయుల జయంతి ఉత్సవ సభకు ఆహ్వానం



బోధన్‌టౌన్‌(బోధన్‌): మహనీయుల మాసం సందర్భంగా ఈ నెల 28న పట్టణంలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవ సభకు హాజరు కావాలని కోరుతూ ఏసీపీ కిరణ్‌ కుమార్‌ను ఎమ్మెస్పీ, ఎమ్‌ఆర్‌పీఎస్‌ నాయకులు కోరారు. బుధవారం ఏసీపీ, మున్సిపల్‌ కమిషనర్‌ ఖమర్‌ అహ్మద్‌, తహసీల్దార్‌ వరప్రసాద్‌, ఏఎంసీ చైర్మన్‌ వీఆర్‌ దేశాయ్‌, ఎంపీపీ బుద్దె సావిత్రిలను మర్యాద పూర్వకంగా కలిసి సభకు ఆహ్వానించారు. నాయకులు దల్లా సురేష్‌, సానుగంటి భరత్‌, తదితరులు ఉన్నారు.

దళిత యువ రత్న అవార్డు ప్రదానం



బోధన్‌ రూరల్‌(బోధన్‌): తగ్గెల్లి గ్రామానికి చెందిన మంచుకూరి సంజీవ్‌కు దళిత యువ రత్న అవార్డు లభించింది. అంబేడ్కర్‌ 132వ జయంతి ఉత్సవాలల్లో భాగంగా హైదరాబాద్‌ రవీంద్ర భారతిలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, మాచుకూరి సంజీవ్‌కు ఈ అవార్డును అందచేశారు. సమాజం పట్ల అంకిత భావంతో చేసిన సేవలను గుర్తించి సంజీవ్‌కు దళిత యువ రత్న అవార్డు ఇచ్చినట్లు తెలిపారు.

సమాచారం..

21న హరే కృష్ణ సత్సంగ్‌ కేంద్రం ప్రారంభం

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలో ఈ నెల 21న ఇస్కాన్‌ ఆధ్వర్యంలో హరే కృష్ణ సత్సంగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు బుధవారం ఇస్కాన్‌ ప్రభూజీ రామంత రాయ్‌ అన్నారు. ఆర్మూర్‌ పట్టణంలోని ఆయన మాట్లాడారు. ఇస్కాన్‌ కేంద్రంలో ప్రతి ఆదివారం కీర్తనలు, ప్రసాద వితరణ ఉంటుందన్నారు.

రంజాన్‌ కానుకల పంపిణీ

బోధన్‌రూరల్‌(బోధన్‌): రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన రంజాన్‌ కానుకలను మండలంలో బుధవారం పంపిణీ చేశారు. బోధన్‌ తహసీల్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ వరప్రసాద్‌ రంజాన్‌ కానుకలను అందజేశారు. బీఆర్‌ఎస్‌ మండలాధ్యక్షులు సంజీవ్‌, ఏఎంసీ చైర్మన్‌ వీఆర్‌ దేశాయి, నాయకులు బుద్దె రాజేశ్వర్‌, షకీర్‌ పటేల్‌, సుదర్శన్‌ పాల్గొన్నారు.
సాలూర తహసీల్‌లో.
సాలూర మండల కేంద్రంలో తహసీల్దార్‌ మమత, బోధన్‌ ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ ఎండీ షకీల్‌లు రంజాన్‌ కానుకలను అందచేశారు. అలాగే సాలూర మండలంలోని పలు గ్రామాల్లో రంజాన్‌ కానుకలను ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ ఎండీ షకీల్‌ పంపిణీ చేశారు.
నవీపేటలో..
నవీపేట: కోస్లీలో రంజాన్‌ కానుకలను సర్పంచ్‌ నీలేష్‌ కుమార్‌ బుధవారం అందజేశారు. వైస్‌ ఎంపీపీ హరీష్‌, నాయకులు గంగాధర్‌, విఠల్‌, జానీఖాన్‌ పాల్గొన్నారు.


బోధన్‌ తహసీల్‌లో రంజాన్‌ కానుకలను పంపిణీ చేస్తున్న తహసీల్దార్‌ వరప్రసాద్‌

కమ్మర్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల ముస్లింలకు రంజాన్‌ కానుకలను ప్రజాప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. స్థానిక తహసీల్దార్‌ ప్రజాప్రతినిధులు గౌతమి, దేవేందర్‌, పాషా, శంకర్‌, అశోక్‌, ప్రభాకర్‌, నాయకులు చిన్నారెడ్డి, నరేందర్‌, మురళి పాల్గొన్నారు.
వర్ని: ఉమ్నాపూర్‌లో రంజాన్‌ కానుకలను సర్పంచ్‌ గంగవ్వ బుధవారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ గంగామణి, మాజీ సహకార సంఘం అధ్యక్షులు లీలా శంకర్‌ పాల్గొన్నారు.

క్లుప్తంగా

బోధన్‌ ఎంపీడీవోగా పర్బన్న



బోధన్‌రూరల్‌(బోధన్‌): బోధన్‌ ఎంపీడీవోగా తోట పర్బన్న బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తోట పర్బన్నను మండల పరిషత్‌ కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

బోధన్‌ సీఎస్‌ఐ కమిటీ ఎన్నిక



బోధన్‌టౌన్‌(బోధన్‌): పట్టణంలోని సీఎస్‌ఐ చర్చి పాస్టరేట్‌ కమిటీలో ఖాళీగా ఉన్న పోస్టులకు సభ్యులను బుధవారం పాస్టర్‌ రెవరెండ్‌ ప్రభాకర్‌ అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాస్టరేట్‌ సెక్రెటరీగా ఎడ్వర్డ్‌ ముల్లర్‌, పాస్టరేట్‌ స్టీవర్డ్‌గా దమ్మల్ల జ్యోతిరాజ్‌, పాస్టరేట్‌ ప్రాపర్టీ సెక్రెటరీగా సందీప్‌ నియమితులయ్యారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



బాల్కొండ: ముప్కాల్‌ మండల పరిధిలో ఏడు గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వలు పంపిణీ చేశారు. తహసీల్దార్‌ విక్రమ్‌, ఆర్‌ఐ గంగాధర్‌, ఎంపీటీసీ నాయకుడు పద్మ, సర్పంచ్‌ కొమ్ముల శ్రీనివాస్‌, కో–ఆప్షన్‌ సభ్యుడు మునీరొద్దీన్‌ పాల్గొన్నారు.
కమ్మర్‌పల్లిలో..



కమ్మర్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను మండల ప్రజాప్రతినిధులు బుధవారం పంపిణీ చేశారు. 72 మందికి చెక్కులను అందజేశారు. తహసీల్దార్‌ సురేష్‌కుమార్‌, ఎంపీపీ గౌతమి, సొసైటీ చైర్మన్‌ రేగుంట దేవేందర్‌, సర్పంచ్‌లు శంకర్‌, అశోక్‌ పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న అయ్యప్ప ఆలయానికి గ్రామానికి చెందిన పన్నాల రవీందర్‌ రూ.లక్ష విరాళంగా అందజేశారు. బుధవారం విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. బద్రి, రఘు, హరీష్‌, మోహన్‌, కిషన్‌, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ఒకరికి డాక్టరేట్‌

మాక్లూర్‌: గుత్ప గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు బుధవారం తమిళనాడు సెంట్రల్‌ యూనివర్శిటీ డాక్టరేట్‌ పట్టాను ప్రదానం చేసింది. అసిస్టెంట్‌ ప్రొఫెసర్‌ డాక్టర్‌ వీరేంద్ర కుమార్‌ పర్యవేక్షణలో సమ్‌ థర్మో వైబ్రేషనల్‌ స్టడీస్‌ ఆన్‌ గైరోటాక్టిక్‌ స్విమ్మర్‌ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్‌ను ప్రకటించారు. గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సమ్మె నోటీసుల అందజేత



నందిపేట్‌(ఆర్మూర్‌): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22 నుంచి సమ్మెను చేపడుతున్నట్లు ఐకేపీ వీవోఏలు బుధవారం ఐకేపీ ఏపీఎం మాణిక్యం, మండల సమాఖ్య అధ్యక్షురాలు పద్మకు నోటీసులు అందజేశారు. మండలంలో పనిచేస్తున్న తెలంగాణ ఐకేపీ వీవోఏల ఎంప్లాయీస్‌ యూనియన్‌ సభ్యులు పాల్గొన్నారు.

మండపం పనుల పరిశీలన



నందిపేట్‌(ఆర్మూర్‌): మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న గౌడ సంఘం కల్యాణ మండపంతో పాటు షాదీఖానా కురుమ సంఘం కల్యాణ మండపం పనులను బుధవారం బీఆర్‌ఎస్‌ ఆర్మూర్‌ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆశన్నగారి రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు మచ్చర్ల సాగర్‌, జెడ్పీటీసీ ముత్యం పాల్గొన్నారు.

సంక్షిప్తం

పేదలకు బియ్యం పంపిణీ

ఆర్మూర్‌టౌన్‌: పట్టణంలోని విద్య హైస్కూల్‌లో బుధవారం రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యములో ‘అవ్వకు బువ్వ’ కార్యక్రమములో భాగంగా పేదలకు బియ్యం పంపిణీ చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు ఖాందేష్‌ శ్రీనివాస్‌, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్‌ పవార్‌, ఉపాధ్యక్షులు జిందమ్‌ నరహరి, విద్యా గోపి, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాలు ప్రారంభం

రుద్రూర్‌: కోటగిరి ఉమ్మడి మండలంలోని మూడు గ్రామాల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం కంటి వెలుగు శిబిరాలు ప్రారంభించారు. పోతంగల్‌ మండలంలోని సుంకిని, దోమలేడ్గి, కోటగిరి మండలంలోని కొత్తపల్లిలో శిబిరాలు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. హెల్త్‌ సూపర్‌వైజర్‌ కృష్ణవేణి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

వర్ని: ప్రజలందరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీసీసీబీ చైర్మన్‌ పోచారం భాస్కర్‌ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌ విందులో భాస్కర్‌ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. అందరూ స్నేహభావంతో అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని సూచించారు. జెడ్పీటీసీ హరిదాసు, మార్కెట్‌ కమిటీ ఉపాధ్యక్షులు వెలగపూడి గోపాల్‌ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లోకి కాంగ్రెస్‌ ఎంపీపీ



రుద్రూర్‌: కాంగ్రెస్‌ పార్టీకి రాజీనామా చేసిన చందూర్‌ ఎంపీపీ లావణ్యారాంరెడ్డి బుధవారం డీసీసీబీ చైర్మన్‌ పోచారం భాస్కర్‌ రెడ్డి సమక్షంలో అధికార బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరారు. ఎంపీపీతో పాటు ఘన్‌పూర్‌, లక్ష్మాపూర్‌ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. డీసీసీబీ చైర్మన్‌ భాస్కర్‌ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు చేరుతున్నారని అన్నారు.

బీజేపీలో చేరికలు

రుద్రూర్‌: అతిచిన్న మండలమైన చందూర్‌లో రాజకీయ చతురతను ప్రదర్శించడంలో నాయకులు ముందున్నారు. ఎంపీపీ బీఆర్‌ఎస్‌ పార్టీలో చేరగా .. బీఆర్‌ఎస్‌ పార్టీకి చెందిన చందూర్‌ మాజీ సర్పంచ్‌ పోతరాజు నర్సవ్వ కొక్కొండ, లక్ష్మాపూర్‌ వార్డు సభ్యుడు నరెడ్ల సాయిలు కార్యకర్తలతో కలిసి బుధవారం హైదరాబాద్‌లో బీజేపీలో చేరారు. పోతంగల్‌ మండలం హంగర్గకు చెందిన పలువురు హైద్రాబాద్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ సమక్షంలో పార్టీలో చేరారు.

బీరప్ప ఆలయ పనుల పరిశీలన

మాక్లూర్‌: ఒడ్డెట్‌పల్లిలో నిర్మిస్తున్న రామాలయంతో పాటు బీరప్ప ఆలయ పనులను బుధవారం స్థానిక బీఆర్‌ఎస్‌ నాయకులు బడుగు సత్యంతో కలిసి డీఈ ఓంప్రకాష్‌, ఏఈ రమేష్‌లు పరిశీలించారు. గ్రామస్తుల కోరిక మేరకు స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, దేవాదయ శాఖ నుంచి రామాలయానికి రూ.12 లక్షలు, బీరప్ప ఆలయానికి రూ.12 లక్షల నిధులు మంజూరు చేయించారు.